నమస్తే తెలంగాణ

# పటాన్‌చెరు మెట్రో మార్గాన్ని త్వరగా చేపట్టాలి



మెట్రో రైలు భవన్‌లో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని కలిసిన మెదక్ ఎంపీ రఘునందన్‌రావు

సిటీబ్యూరో, జూన్ 18 (నమస్తే తెలంగాణ): మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మెట్రో మార్గాన్ని నిర్మించే పనులు వేగవంతంగా చేయాలని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కోరారు. మంగళవారం బేగంపేటలోని మెట్రో రైలు భవన్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ నగర శివారులో ఉన్న ప్రాంతాల్లో పటాన్‌చెరు ఎంతో అభివృద్ధి చెందుతున్నదని, భారీ పరిశ్రమలు, నివాస ప్రాంతాలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో మెట్రో సదుపాయం కల్పించాలన్నారు. మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ రెండో దశ మెట్రో ప్రాజెక్టులో భాగంగా మియాపూర్-పటాన్‌చెరు మార్గం నిర్మించాలని, క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

19/06/2024 | Hyderabad | Page : 4
Source : https://epaper.ntnews.com/